# ఎమ్మెల్యే ఈటల ఔదార్యం

## 43 మంది పేదలకు ఉచిత వైద్యం

జమ్మికుంట, జూన్ 11 (మనం న్యూస్): హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ పేద ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారం గురించి ప్రత్యేక దృష్టి సారించారు.నియోజకవర్గంలోని పేదల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్నాడని తెలిసి ఆదివారం జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లె గ్రామానికి చెందిన నిరుపేదలు వారి ఆరోగ్య సమస్యలను ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకటేశ్వర్లపల్లె గ్రామానికి ప్రత్యేక బస్సును పంపించి ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 40 మంది పేదవారిని ఉచిత వైద్యం కోసం హైదరాబాద్ వొంటిమామిడిలోని ఆర్‌విఎం హాస్పిటల్ కు తరలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఈటల రాజేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొగ్గల భాస్కర్, పుల్లూరి ఈశ్వర్ , రొంటల మహేందర్ ,పుల్లూరి రవి,మచ్చ శ్రీనివాస్,పుల్లూరి సంపత్,సుంకిషాల తిరుపతి, శ్రీధర్ , రాజు ,కొమురయ్య.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## చర్చి ఆవరణలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్



కొత్తపల్లి, జూన్11 (మనం న్యూస్): కొత్తపల్లి పట్టణంలోని సిఎస్ఐ చర్చి ఆవరణలో మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ఆదివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ ఇచ్చిన మాట ప్రకారంగా చర్చి అభివృద్ధికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్‌ను మున్సిపల్ చైర్మన్ చర్చి కమిటీకి అందించారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ తో పాటు స్థానిక కౌన్సిలర్లు మానుపాటి వేణుగోపాల్, జేరిపోతుల మొండయ్యా, చర్చిపాస్టర్, మాల సంఘం అధ్యక్షులు హనుమాన్లు, ఆనందం, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## చకచకా సెంట్రల్ లైటింగ్ పనులు

### గ్రామపంచాయితీ, ఎంపిడివోలకు విషయమే తెలియదటా..?



ఇల్లందకుంట, జూన్ 11 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రాంగణం నుండి బండమడుగు వరకు సెంట్రల్ లైటింగ్ పనులను గుత్తేదారులు చకచకా నిర్వహిస్తున్నారు. ఆదివారం రోజునా ఈ పనులు కొనసాగాయి. ఈ పనుల వివరాలు తెలుసుకునేందుకు సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డితో పాటు పంచాయితీ కార్యదర్శి, ఎంపీడీవోలను సంప్రదించగా తమకు ఎలాంటి సమాచారం లేదని బదులిచ్చారు. పట్టణంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు ఇటు గ్రామపంచాయితీ, అటు మండల పరిషత్ ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలియకుండా ఎలా కొనసాగుతున్నాయని స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

## రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



జమ్మికుంట, జూన్ 11 (మనం న్యూస్): ఆబాది జమ్మికుంటలోని శివాలయం శివారు నుండి వల్భాపూర్ వెళ్ళే రోడ్డు వెడల్పు పనులను మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రాంతంలో రోడ్డు ఇరుకుగా ఉండి రైతులు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ దారికి శాశ్వత పరిష్కారం కోసం స్థానిక కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస, భోగం సుగుణ అధ్వర్యంలో ఆదివారం రోడ్డు వెడల్పు మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వల్భాపూర్ గ్రామ సర్పంచ్ రఘుపాల్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిదులు ఆబాది ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారుని కుటుంబానికి అంబాల కుటుంబ సభ్యుల చేయూత



జమ్మికుంట, జూన్ 11 (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ డప్పు కళాకారుడు మారపల్లి రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా దళిత రత్న అవార్డు గ్రహీత డప్పు కళాకారుడు అంబాల ప్రభాకర్ కుటుంబ సభ్యులు ఆదివారం రోజున మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ రవీందర్ సుమారు మూడు దశాబ్దాలుగా డప్పు కళా రంగంలో సామాజిక, రాజకీయ పార్టీలకు వివిధ జిల్లాలలోనే కాకుండా పలు రాష్ట్రాలలో వందలాది కార్యక్రమాలలో పాల్గొని తనదైన శైలిలో గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించారన్నారు. 2019లో హుజురాబాద్ కళా రవళి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డప్పు వాయిద్యంలో ప్రపంచ గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన సభ్యుల్లో ముఖ్య భూమిక పోషించారని గుర్తుచేశారు. అంత గొప్ప డప్పు కళాకారుడు మరణించడం కళారంగానికి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అంబాల రాజయ్యా, అంబాల కిరణ్, అంబాల సాయిలు, అంబాల చంద్రయ్యా, భారత రాష్ట్ర సమితి యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు అంబాల రాజు, అంబాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిజెఎంఎ నూతన కార్యవర్గం



కరీంనగర్, జూన్ 11 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టిపిజెఎంఎ కార్యాలయంలో అధ్యక్షులు వి.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా ఎస్వీజెసి కళాశాలల కరస్పాండెంట్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా మాస్ట్రో ఇన్స్టిట్యూట్స్ ఎ.రాజేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.రాజేందర్, సిహెచ్.రాజేశ్వర్ రెడ్డి, జి.శ్రీనివాస్, వై.వెంకటేశ్వర రావు ఉపాధ్యక్షులుగా, ట్రెజరర్ గా ఎస్.వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎల్.తిరుపతి, ఎం.వేణుమాధవ్, జాయింట్ సెక్రటరీగా ఏ.శ్రీనివాస్, అడ్వైజర్ గా పి.సంపత్‌రావులను ఎన్నుకున్నారు.

## కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



హుజురాబాద్ రూరల్, జూన్ 11 (మనం న్యూస్): దివ్యాంగుల ఆసరా ఫించన్ మరో వెయ్యి రూపాయలకు పెంచుతూ సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ హుజురాబాద్ డివిజన్‌లోని దివ్యాంగుల ఆధ్వర్యంలో ఆదివారం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. దివ్యాంగుల సంఘము మండల కమిటి అధ్యక్షులు కంకణాల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ వికలాంగుల విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శీలం రాజురెడ్డి, దివ్యాంగ సమాచారం తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవుల శ్రీనివాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు పరబ్రహ్మాచారి, కల్లూరి స్వప్న ఉపాధ్యక్షులు, రవీందర్ కార్యదర్శి, చికోటి వెంకట రమణ ప్రచార కార్యదర్శి, లక్ష్మి, మంతెన తిరుపతి, తిప్పారపు సంపత్, అమరేందర్, బోలవేన మొగిలి, రాజిరెడ్డి, ఎ. తిరుపతి, అనుష, బేతి రాజేందర్, శ్రీనివాస్, లింగారెడ్డి, రాజేందర్, రాజు, భాస్కర్, బిక్షపతి, లక్ష్మన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గ్రామదేవతల ఊరేగింపు



శంకరపట్నం, జూన్ 11 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ధర్మారంలో గ్రామదేవతలైన భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన ఊరేగింపు కార్యక్రమాన్ని ఆదివారం గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ గ్రామదేవతల విగ్రహాల శోభాయాత్రను కోలాటం డప్పు చప్పులతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

